Two-day meet held on bridging gap beween industry, academia

- Focuses on next generation workforce for innovation
- Workshop on designing curriculum and course structure for UG Engineering programme organised

HANS NEWS SERVICE
HYDERABAD

A two-day event was held on January 7 and 8 to address the gaps between industry and academia and their impact on creating a skilled workforce in today's world.

On January 7, IIT Madras, in collaboration with the Telangana Council of Higher Education (TGCHE), organised an industry-academia conclave in Hyderabad focusing on educating and training the next-generation workforce for innovation.

TGCHE Chairman Prof Balakista Reddy emphasised integrating technology with education. He noted extensive opportunities to explore in the wake of liberalisation and the privatisation of education. The surge in digitalisation and the experiences from the pandemic have led to what he termed "Civilisation", which has significantly influenced industry and academia. He concluded by stating that state-controlled industries have been replaced by private enterprises, resulting in a surge of innovation, extending from deep sea to outer space.

Prof Pratap Haridoss, Dean (Academics) at IIT Madras, acknowledged the existing gaps between industry and academia and expressed the importance of bridging those gaps.

Prasanth Nandella, President of the Hyderabad Software Enterprises Association, called for the creation of groundbreaking solutions and stressed the need for faculty members to understand the industry's requirements while redesigning student learning skills. This was followed by a panel discussion featuring experts from both industry and academia, including Srividya Ramakrishnan, Head of R&D for Drug Substance at Aurigene Pharmaceutical Services Ltd, Sajjad Ahmed Shaik, Global Head of Learning for Insights & Data unit at Capgemini, Prof Prathap Haridoss, Dean (Academic Courses), IIT Madras, Naga Bharath Daka, Co-Founder and Chief Operating Officer of Skyroot Aerospace, Prashanth Nandella, President of Hyderabad Software Enterprises Association, Prof Vignesh Muthuvijayan (moderator), Associate Chair of the Centre of Outreach and Digital Education at IIT Madras.

The panel discussion covered various issues, with the panellists discussing the state of education in India's technical institutions, the challenges of breaking conventional pedagogies, industry requirements, and the difficulties in investing in R&D, which could be addressed by involving students in research projects.

The topic of the workshop during the second day was on designing the curriculum and course structure for the UG Engineering Programme held at Jawaharlal Nehru Technological University (JNTUH), Hyderabad, to review the existing curriculum. The speakers were – Prof NV Ramana, Director, DAAF, JNTUH, Prof V Balakista Reddy, Chairman, TGCHE & Vice-Chancellor, JNTUH, Prof K Vijaya Kumar Reddy, Rector, JNTUH, Prof K Venkateswara Rao, Registrar, JNTUH, Prof Pratap Haridoss, Dean (Academic Courses), IIT Madras, Prof Andrew Thangaraj, Chair, Centre for Outreach and Digital Education (CODE), IIT Madras Later, Dr Amit Dutta, Director of AICTE, New Delhi, who spoke on the AICTE initiatives and support systems for enhancing and maintaining quality in engineering education. Dr Sandhya Chintala, Executive Director of the IT-ITeS Skills Council and Vice President of NASSCOM, addressed stakeholders about education and training for the next generation workforce. Colonel Sai Shankar, P.VSM (Retd), Technical Manager for the National Quantum Mission, provided an overview of quantum technologies and relevant courses for academic institutions. Prof Andrew Thangaraj apprised the audience about IIT Madras' initiatives on learning and teaching resources embedded with digital education and skill training.

Dr NV Ramana shared insights into the course structure, credit distribution, and best practices at JNTUH, while Dr JP Tegar, Professor of Civil & Environmental Engineering at the National Institute of Technical Teachers' Training and Research in Bhopal, discussed the futuristic curriculum of UG engineering programmes, design and development considerations.

ఆంధ్రప్రభ
గురువారం 9- 1 - 2025

డిగ్రీలో డిఫెన్స్, సెక్యూరిటీ కోర్సులు

•విమానయాన రంగంలో బోలెడు ఉపాధి అవకాశాలు •అందుబాటులో వేలాది ఉద్యోగాలు•త్వరలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటిస్తాం •డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ •డిగ్రీ చదివిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగం దక్కేలా అప్రెంటిన్ విధానం • ఆంధ్రప్రభ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : విమానయాన రంగంలో వేలసంఖ్యలో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నా అర్హులైన అభ్యర్థులు లభ్యం కావడం లేదని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి చెప్పారు. విస్తృతమైన ఉపాధి అవకాశాలున్న ఈ రంగంలో తెలంగాణ విద్యార్థులను తీర్చి దిద్దేందుకు డిగ్రీ స్థాయిలో ఏరోనాటికల్ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కొత్త విద్యా సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (బీఏ)లో డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ కోర్సులను ప్రవేశ పెడుతున్నట్లు బాలకిష్టా రెడ్డి చెప్పారు.

ఈ కోర్సును 2025-26 విద్యా సంవత్సరం ఎంపిక చేసిన కళాశాలల్లో మాత్రమే ప్రారంభిస్తున్నామని ఆయన

పరిశ్రమలతో అనుసంధానం

ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమలతో ఎన్నో అవసరాలు ఉంటాయని వర్సిటీలు,కళాశాలను పరిశ్రమలతో అనుసంధానం చేసేందుకు సెన్సస్ ఐటీ ఆధ్వర్యంలో మంగళవారం మేధో మథనం నిర్వహించామని ఈ సదస్సుకు జేఎన్టీయూలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధ్యాపకులతోపాటు ఈ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులను కూడా ఆహ్వానించామని పేర్కొన్నారు. పరిశ్రమలు ఆశిస్తున్నా కోర్సులేంటి? వారికి ఎటువంటి కోర్సులు చదివిన విద్యార్థులు అవసరమన్న అంశాన్ని చర్చించామని తెలిపారు. జేఎన్టీయూ లో పనిచేసే అధ్యాపకులకు బకాయిపడ్డ యూజీసీ సవరణ వేతనాల బకాయిలు రూ 23 కోట్లను విడుదల చేశామని బోధనేతర సిబ్బంది కి కూడా ఈ బకాయిలను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని బాలకిష్టా రెడ్డి ప్రకటించారు.

ఆంధ్రప్రభకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పెచ్చరు దేశంలో,తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటవు తున్నాయని ఇందులో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలున్నా అర్హులైన యువత అందుబాటులో లేరని చెప్పారు. వైవిధ్యాం ఉన్న విమానాశ్రయ ఉద్యోగాల కోసం యువత కు విద్యాభోధన చేసి శిక్షణ ఇప్పించాలన్న ఆలోచన ఉన్నత విద్యా మండలి పరిశీలనలో ఉందని విద్యా శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో త్వరలో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించి ఈ రంగంలో కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అయన పేర్కొన్నారు. నల్సార్ విశ్వ విద్యాలయంలో తాను పనిచేసిన సమయంలో డిఫెన్స్,ఏరోస్పేస్ కు సంబంధించిన న్యాయ కోర్సులను ప్రారంభించానని ఈ కోర్సులకు విశేష ఆదరణ లభించిందని గుర్తు చేశారు. సమాజ అవసరాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని

డిగ్రీ,బీఏ తో పాటు ఇంజనీరింగ్ సిలబస్ ను పూర్తి స్థాయిలో మార్పాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉందని యూజీసీ,ఏఐసీటీఈ నిబంధనల వారి మార్గదర్శకాలను అనుసరించి సిలబస్ లో మార్పులు చేర్పులు చేపడతామని

ప్రవేశ పరీక్షల తేదీలపై త్వరలో నిర్ణయం

ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ తో సహా ఈసెట్,ఎడ్ సెట్ ,లాసెట్, పాలీసెట్,పీజీ ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల నిర్వహణ తేదీల విషయంలో నిర్ణయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పారు.పరీక్షలు నిర్వహించే తేదీల వివరాలను బాలకిష్టా రెడ్డి చెప్పారు. డిగ్రీ,పీజీ విద్యార్థులకు ఉచితంగా కోర్సు మెటీరియల్ ను అందజేసే ప్రతిపాదన కూడా ఉన్నత మంది పరిశీలనలో ఉందని చెప్పారు.గ్రామీణ,మండల, యోజకవర్గ స్థాయిలో డిగ్రీ,పీజీ కోర్సులను చదువుతున్న విద్యార్థులు పరీక్షల సమయంలో గైడ్లు,టెస్ట్ పేపర్లు చదివు తున్నారని అయితే విద్యార్థులను వీటి నుంచి దూరం చేసి తాము ఎంపిక చేసుకున్న కోర్సుల్లో పరి జ్ఞానం పెంచుకునేందుకు వీలుగా కోర్సు మెటీరియల్ ను రూపొందించి అందుబాటులోకి తీసుకురానున్నామని ప్రకటించారు .పీజీఎఫ్ పద్ధతిలో ఈ కోర్సు మెటీరియల్ ను ఉన్నత విద్యా మండలి, ఆయా విశ్వ విద్యాలయాల వెబ్ సైట్ లో అందు బాటులో ఉంచుతామని విద్యార్థులు వాటిని డౌన్ లోడ్ చేసు కుని ప్రింట్లు తీసుకుని చదువుకోవచ్చునిఅయన తెలిపారు. కోర్సు మెటీరియల్ రూపొందించేందుకు నిష్ణాతులైన అధ్యా పకులతో సమాలోచనలు జరుపుతున్నామని అయన చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపాదించామని పైలుపైనీ ఎంఓ ఆమోద ముద్ర పడిన వెంటనే తేదీల వివరాలను ప్రకటిస్తామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 11 వేల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తికి ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూజీసీ తాజాగా ప్రకటించిన మార్గదర్శకాలకు లోబడి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంటుందన్నారు.

వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీల భర్తికి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపకులపతి ఘంటా చక్రపాణి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ అధ్యయనం చేస్తోందని ఇందుకు సంబంధించిన నివేదిక త్వరలోనే ప్రభుత్వానికి అంద జేస్తామని బాలకిష్టా రెడ్డి చెప్పారు. వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీలభర్తీ ఎంతో అవ్యవసరమనిఅయన అభిప్రాయపడ్డారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్,డిగ్రీ,పీజీ ఇతర కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు త్వరితగతిన ఉపాధి అవకాశాలు లభ్య మయ్యేలా రెండు,మూడు నెలల పాటు (అప్రెంటిస్) శిక్షణ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చామని ఈ ప్రక్రియకు త్వరలోనే శ్రీకారం చుడుతామని అయన పేర్కొన్నారు.

ఆధునిక సాంకేతికతకే అత్యంత ప్రాధాన్యం

జేఎన్‌టీయూహెచ్ వర్క్‌షాప్‌లో వీసీ బాలకిష్టారెడ్డి

జేఎన్‌టీయూహెచ్‌లో వర్క్‌షాప్‌ను ప్రారంభించిన వీసీ బాలకిష్టారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: గ్లోబలైజేషన్ ప్రపంచవ్యాప్తం గా విద్యావ్యవస్థలను ప్రభావితం చేస్తోందని, సమాచార మార్పిడి మొదలు అన్నిరంగాల్లోనూ ఆధునిక సాంకేతికతకే అత్యంత ప్రాధాన్యత లభిస్తోందని జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూహెచ్‌లో బుధవారం 'అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాలు-కోర్సు నిర్మాణ రూపకల్పన'అనే అంశంపై జేఎన్‌టీయూహెచ్, తెలంగాణ ఉన్నత విద్యామండలి సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాపులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ భారత జనాభాలో 65 శాతం మంది 30 ఏళ్లలోపు లోపు ఉన్నారని, ఇలాంటి యువతతో కూడిన దేశానికి గుణాత్మక విద్య అందించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఖర్చులు తగ్గించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి, ఐఐటీ మద్రాస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యం చేసి, ఉన్నత విద్యాప్రమాణాలను మరింత మెరుగుపర్చటం అనివార్యమన్నారు. కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ డీన్ ప్రొఫెసర్ ప్రతాప్ హరిదాస్, సెంటర్ ఆఫ్ అవుట్ రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ ఆంధ్రా తంగరాజ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఐటీ-ఐటీ-స్కిల్స్ కౌన్సిల్, నాస్కం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శాండీస్ చింతల, పీపీఎస్ఎం, నేషనల్ క్వాంటమ్ మిషన్ టెక్నికల్ మేనేజర్ సాయి శంకర్, జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ ప్రొ. ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠ్యాంశాల రూపకల్పన అనివార్యం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మోడల్ పాఠ్యాంశాల రూపకల్పన అనివార్యమని, ఆ దిశగా ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) డైరెక్టర్ డాక్టర్ అమిత్ దత్ అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల నిర్మాణం, పాఠ్యాంశాల రూపకల్పనపై బుధవారం జేఎన్‌టీయూలో తెలంగాణ ఉన్నత విద్యామండలి, వర్సిటీ అకడమిక్ అఫైర్స్ డైరెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ఒకరోజు కార్యశాలలో ఆయన ఆన్‌లైన్ ద్వారా మాట్లాడారు. విద్యా వ్యవస్థలో మార్పులకు అనుగుణంగా ఇప్పటికే తాము క్వాంటం టెక్నాలజీ, కంప్యూటింగ్ వంటి ప్రాధాన్య రంగాల్లో పాఠ్యాంశాల అభివృద్ధిపై పనిచేస్తున్నామన్నారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్, జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తదితరులు మాట్లాడారు.

టెక్నాలజీ అభివృద్ధితోనే ప్రపంచాన్ని శాసించగలం

● జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ అభివృద్ధితోనే ప్రపంచాన్ని శాసించగలమని జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సుల సిలబస్‌ను సమూలంగా మార్చే నిమిత్తం బుధవారం జేఎన్టీయూలో వర్క్‌షాప్ నిర్వహించారు. సెమినార్‌లో వచ్చే ఏడాది నుంచి అమలు చేయబోయే ఆరోబి రెగ్యులేషన్స్‌పై విస్తృతంగా కసరత్తు చేశారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. గ్లోబలైజేషన్ కారణంగా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, అందుకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యలో డిజిటలైజేషన్, మల్టీ, ఇంటర్, ఇంట్రా డిసిప్లీనరీ వ్యవస్థలను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచానికి ఏమి అవసరమో గుర్తించి ఆ మేరకు కరిక్యులమ్‌లో చేయాల్సిన మార్పులను సూచించాలని అకడమిక్, ఇండస్ట్రీ నిపుణులను కోరారు. జేఎన్‌టీయూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక డిప్లొమా కోర్సులను అందించేందుకు ఐఐటీ మద్రాస్‌తో ఎంఓయూ కుదుర్చుకుంటున్నామని చెప్పారు.

వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్

నాన్-అకడమిక్ యాక్టివిటీస్‌కి ప్రాధాన్యం

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలంటే అకడమిక్‌తో పాటు నాన్ అకడమిక్ యాక్టివిటీస్ కూడా ఎంతో ముఖ్యమని ఐఐటీ మద్రాస్ డీన్ ప్రతాప్ హరిదాస్ అన్నారు. తమ ఐఐటీలో చేరిన విద్యార్థులకు మొదటి రెండు సెమిస్టర్లు నాన్ అకడమిక్ యాక్టివిటీస్ కింద రిక్రియేషన్ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఐఐటీ మద్రాస్ నుంచి డేటాసైన్స్‌లో డిప్లొమా కోర్సును అందించేందుకు జేఎన్‌టీయూతో అవగాహన కుదుర్చుకోనున్నట్లు చెప్పారు. జేఎన్‌టీయూ విద్యార్థులకు ప్రస్తుతం కల్పిస్తున్న రెండు నెలల ఇంటర్న్‌షిప్ సరిపోదని, ఐఐటీఎంలో 6, 8 సెమిస్టర్లను హ్యుమ్గా ఇంటర్నషిప్‌లు చేసేందుకే కేటాయించామన్నారు.

వర్క్‌షాప్‌లో వర్సువల్‌గా పాల్గొన్న ఆలిండియా సాంకేతిక విద్యామండలి డైరెక్టర్ డాక్టర్ అమిత్ దుత్త, నాస్‌కామ్ వైస్ ప్రెసిడెంట్ చింతల సంధ్య, ఐఐటీఎం డిజిటల్ ఎడ్యుకేషన్ కేంద్రం ఛైర్మన్ ప్రొఫెసర్ ఆంధ్రా తంగరాజ్ తదితరులు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతను పెంచడం, భావితరాల ఉద్యోగులకు విద్యా శిక్షణ, డిజిటల్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ ట్రైనింగ్, విద్యాసంస్థలకు క్వాంటమ్ టెక్నాలజీస్ అవశ్యకత తదితర అంశాలపై జేఎన్‌టీయూ అధికారులకు, ఇంజనీరింగ్ కాలేజీల అధ్యాపకులకు కీలక సూచనలు చేశారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు ఎన్వీ రమణ, కామాక్షి ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీవేద, అరుణకుమారి, రజని, రవీంద్రారెడ్డి, సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.